మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
సోమవారం , ఆగస్టు 24, 2026
తెలుగు డైలీ
ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే...
5 PM
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net

## నేటి నుంచి ఓటర్లకు
# 'సర్' నోటీసులు



**హైదరాబాద్ :** ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా 'అనామలీస్, అన్-మ్యాపింగ్' వర్గాల కింద గుర్తించిన ఓటర్లకు సోమవారం నుంచి దశల వారీగా నోటీసులు జారీ చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 92.87 లక్షల మంది ఓటర్లకు ఈ నోటీసులు అందనున్నాయి. ఇందులో 60.51 లక్షల మంది 'అనామలీస్'?లో, 32.36 లక్షల మంది 'అన్-మ్యాపింగ్' వర్గంలో ఉన్నారు. ఈ నెల 17న ఓటర్ల ముసాయిదా జాబితా విడుదలైనప్పటికీ, మరుసటి రోజే ప్రారంభం కావాల్సిన నోటీసుల పంపిణీ వివిధ కారణాల వల్ల వాయిదా పడింది. సోమవారం నుంచి బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వో) ఇంటింటికీ వెళ్లి ఈ నోటీసులను అందజేస్తారు. నిర్ణీత రోజు ఓటరు హాజరు కావాల్సిందే : నోటీసును అందజేసే సమయంలో ఓటరు ఫొటో తీసి నిర్దేశిత యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. నోటీసు స్లిప్‌లో జారీ చేసిన తేదీ, నిర్దేశించిన సమయం, నోటీసు జారీకి గల కారణం వంటి వివరాలు ఉంటాయి. రోజుకు 3 సమయ విభాగాలు ఏర్పాటు చేశారు. ఓటరుకు వారి నిర్దిష్ట సమయం గురించి తెలియజేస్తారు. నిర్ణీత సమయంలో ఓటరు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ లేదా అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ముందు హాజరు కావాల్సి ఉంటుంది. ఒకవేళ నిర్ణీత రోజున హాజరు కాలేకపోతే, ఓటరు తర్వాత వచ్చి కారణాన్ని వివరించవచ్చు. అప్పుడు వేరొక తేదీ కోసం కొత్త నోటీసు జనరేట్ చేస్తారు.



## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం
# 48 గంటల నిరాహార దీక్ష

- రేవంత్ సర్కార్‌పై బీజేపీ సమరం.. 48 గంటల దీక్షకు దిగుతున్న రాంచందర్ రావు
- అంతర్గత కుమ్ములాటలతో రేవంత్ సర్కార్ పతనం ఖాయమన్న బీజేపీ
- 30 శాతం కమీషన్ల సర్కార్‌గా కాంగ్రెస్ మారిందని ఆరోపణ

**హైదరాబాద్ :**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, అంతర్గత కుమ్ములాటలతో కూలిపోయే దశకు చేరుకుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఐదేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేయడం కష్టమేనని ఆయన వ్యాఖ్యానించారు. ఫీజు రీయిం బర్స్‌మెంట్ బకాయిల విడుదలను డిమాండ్ చేస్తూ సోమవారం నుంచి 48 గంటల నిరా హార దీక్ష చేపట్టనున్నట్లు ప్రకటించారు. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆదివారం ఆయ న మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి దీక్ష ప్రారంభమవుతుందని రాంచందర్ రావు తెలిపారు. పోలీసుల ఆంక్షలకు భయపడబోమని, అనుమతి నిరాకరించినా దీక్ష చేసి తీరుతామని స్పష్టం చేశ ారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.12,000 కోట్లకు చేరాయని, దీని వల్ల 20 లక్షల మంది విద్యార్థుల అంధకారంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ పాలనలో 10-15 శాతం కమీషన్లు ఉంటే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం '30 శాతం కమీషన్ల సర్కార్'గా మారిందని రాంచందర్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్‌ది కుటుంబ పాలనైతే, ఇప్పుడు 'రేవంత్ బ్రదర్స్' పాలన నడుస్తోందని విమర్శించారు. 22ఏ నిబంధనల పేరుతో రియల్ ఎస్టేట్ రంగాన్ని వేధిస్తున్నారని దుయ్యబట్టారు.ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్ పేరిట హామీలిచ్చిన రాహుల్ గాంధీకి తెలంగాణలో అడుగుపెట్టే నైతిక హక్కు లేదని అన్నారు.త్వం '30 శాతం కమీషన్ల సర్కార్'గా మారిందని రాంచందర్ దమ్ముంటే హైదరాబాద్ వచ్చి విద్యార్థుల సమస్యలపై 'ఛత్రోంకీ గూంజ్' నిర్వహించి సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. కాగా, ప్రధాని మోదీ 25 ఏళ్ల సుపరిపాలన పూర్తవుతున్న సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి నెల రోజుల పాటు 'మోదీ 25 సేవా సంకల్ప్ అభియాన్' నిర్వహిస్తామని ప్రకటించారు.

## ఈగల్ శాఖలో ఇంటి
# దొంగల బాగోతం
### డ్రగ్స్ పెడ్లర్లతో కలిసి




**హైదరాబాద్, ఆగస్టు 24:**
డ్రగ్స్ నిర్మూలన కోసం పనిచేసే ఈగల్ శాఖలోనే ఇద్దరు కానిస్టేబుల్స్ డ్రగ్స్ దం దాకు పాల్పడటం తీవ్ర కలకలం రేపుతోంది. ఈగల్ ఇంటి దొంగలైన కానిస్టేబుల్ నరహరి, స్వామిలపై అధి కారులు చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. దాదాపు రూ.50 లక్షలు విలువైన ఎక్స్టాసీ పిల్స్‌ను స్వాధీనం చేసుకున్న కానిస్టేబుల్స్.. దీనికి సంబంధించిన సమా చారాన్ని అధికారులకు ఇవ్వనట్లు తెలుస్తోంది. 50 లక్షల విలువైన ఒక కిలో ఎక్స్టాసీ మాత్రలను అక్రమంగా విక్రయించేందుకు వీరిద్దరూ ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందుకోసం ఏకంగా డ్రగ్ పెడ్లర్లను సంప్రదించినట్లు సమాచారం.ఒక డ్రగ్ పెడ్ల ర్‌ను పట్టుకునేందుకు హెచ్ న్యూ అధికారులు చేపట్టిన ఆపరేషన్‌లో.. కానిస్టేబుళ్లు నరహరి, స్వామిల బాగోతం బట్టబయలైంది. గతంలో వీరిద్దరూ పలు విజయ వంతమైన యాంటీ డ్రగ్స్ ఆపరేషన్స్ చేసి అవార్డులు కూడా అందుకున్నారు. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న ఈగల్ టీం.. ఇద్దరు కానిస్టేబుళ్లను విధుల నుంచి దూరం పెట్టినట్లు తెలుస్తోంది.


## కాంగ్రెస్‌కు కొండా ఫ్యామిలీ షాక్?

- జనసేన గూటికి సుస్మిత?
- జనసేనలో చేరనున్నట్లు కొండా సుస్మితపై ప్రచారం
- కాంగ్రెస్ అధిష్ఠానంపై అసంతృప్తితో ఉన్న సుస్మిత
- పరకాల టిక్కెట్ ఇవ్వకుంటే ఇండిపెండెంట్‌గా పోటీ అని ప్రకటన




**హైదరాబాద్ :**తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర ప్రచారం ఒకటి ఊపందుకుంది. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత త్వరలో జనసేన పార్టీలో చేరబోతున్నారంటూ వార్తలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత వివాదాల నేపథ్యంలో ఆమె ఈ నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నారని, జనసేన నేతలతో చర్చలు కూడా జరుగుతున్నాయని రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నా యి. ఇటీవల కాలంలో కొండా ఫ్యామిలీకి, కాంగ్రెస్ అధిష్ఠానానికి మధ్య దూరం పెరిగిన విషయం తెలిసిందే. ముఖ్యంగా పరకాల అసెంబ్లీ టికెట్‌ను ఆశిస్తున్న సుస్మిత, తనకు అవకాశం ఇవ్వక పోతే స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతానని ప్రకటించారు. అంతేకాకుండా సీఎం రేవంత్ రెడ్డిపై ఆమె చేసిన కొన్ని వ్యాఖ్య లు పార్టీలో తీవ్ర దుమారం రేపాయి.జారీ చేసింది. దీనిపై ఆమె పార్టీ జాతీయ అధ్యక్షు డు మల్లికార్జున ఖర్గేను కలిసి వివరణ ఇచ్చినట్లు సమాచారం.

## బంగాళాఖాతంలో అల్పపీడనం.. తెలంగాణలో రెండ్రోజులు అతిభారీ వర్షాలు



**హైదరాబాద్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో వర్షాలు మళ్లీ ఊపందుకున్నాయి. రానున్న రెండు రోజుల పాటు (ఆగస్టు 24, 25 తేదీల్లో) రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.వాతావరణ శాఖ సూచన ప్రకారం, సోమవారం కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసి, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.ఇవి కాకుండా ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ సహా రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని ఐఎండీ తెలిపింది. వర్షం సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.

## విజయ్ సర్కార్ భారీ ప్రకటనలు
# ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు

- ఏడాదికి 3 ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించనున్న తమిళనాడు ప్రభుత్వం
- 2027 సంక్రాంతి నుంచి 'అన్నపూర్ణి సూపర్ సిక్స్' అమలు
- రూ.2.5 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలకు పథకం వర్తింపు
- మహిళలకు ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం
- ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించిన విజయ్



**చెన్నై:**తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ సోమవారం పలు కీలక సంక్షేమ పథకాలను ప్రకటించారు. ఏడాదికి మూడు ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించే పథకంతో పాటు ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు.'అన్నపూర్ణి సూపర్ సిక్స్' పేరుతో గ్యాస్ సిలిండర్ల పథకం అమల్లోకి రానుంది. 2027 సంక్రాంతి నుంచి దీనిని ప్రారంభించనున్నారు. ఏటా రూ.2.5 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలకు ఈ ప్రయోజనం వర్తిస్తుంది. సుమారు 1.30 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది.అర్హులైన కుటుంబాలు కొనుగోలు చేసే మూడు గ్యాస్ సిలిండర్ల ఖర్చును నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. ఈ పథకానికి ఏటా సుమారు రూ.4,000 కోట్ల వ్యయం అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులతో గ్యాస్ కొరత, ధరల పెరుగుదల కుటుంబాలపై అదనపు భారాన్ని మోపాయని విజయ్ తెలిపారు.మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం పరిధిని ప్రభుత్వం విస్తరించింది. ఇకపై సాధారణ బస్సులతో పాటు ఎక్స్‌ప్రెస్, ఎల్ఎస్ఎస్, డీలక్స్ బస్సుల్లోనూ మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. జిల్లాల మధ్య నడిచే బస్సుల్లోనూ ఈ సదుపాయం కల్పించనున్నారు. 'వెట్రి పయనం' పేరుతో అక్టోబర్ 2 నుంచి ఈ విస్తరణ అమల్లోకి వస్తుంది.

### ఖరగ్‌పూర్ -- అమరావతి
# హైవేకు గ్రీన్ సిగ్నల్



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి తూర్పు భారతదేశంతో రవాణా అనుసంధానాన్ని మరింత పటిష్ఠం చేసేలా పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్ నుంచి అమరావతి వరకు 1,107 కిలోమీటర్ల సుదీర్ఘ గ్రీన్‌ఫీల్డ్ హైవే కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు ఆమోదం లభించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ప్రధాని మోదీ, కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీలకు ఏపీ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మొత్తం 1,107 కిలోమీటర్ల పొడవైన ఈ నాలుగు లేన్ల కారిడార్ పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల మీదుగా సాగి ఏపీలోకి ప్రవేశిస్తుంది. మన రాష్ట్రంలో దాదాపు 457 కిలోమీటర్ల మేర అమరావతికి చేరుకునేలా ప్రణాళికలు రూపొందించారు.ఈ హైవే అందుబాటులోకి వస్తే తూర్పు భారతదేశం - ఆంధ్రప్రదేశ్ మధ్య అధిక వేగంతో ప్రయాణికుల, సరుకుల రవాణా వేగవంతం కానుంది. దీనివల్ల రవాణా వ్యయం గణనీయంగా తగ్గి ఏపీలోని రైతులు, పరిశ్రమలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని సీఎం అభిప్రాయపడ్డారు.

# దశాబ్దాలుగా ఆక్రమణలకు గురవుతున్న 'తీగల చెరువు'

- నిద్రమత్తు వీడని అధికార యంత్రాంగం..
- రికార్డుల్లో 101 ఎకరాల చెరువు..
- మిగిలింది 60 ఎకరాలేనా?
- ఆలయాల పేరుతో భారీ కట్టడాలు..
- ఆక్రమణలకు గురవుతున్న చెరువు భూమి..
- రాజకీయ అండదండలతో ఆక్రమణలకు అడ్డు అదుపు లేదా...?
- ఇరిగేషన్ శాఖ కళ్ళ ముందే చెరువు కుచ్చ..
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోనే ఈ దుస్థితి ఎందుకు...?
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తారా..
- ఆక్రమణదారులపై ఉక్కుపాదం మోపుతారా...?

**సోమవారం 24, ఆగస్టు 2026 మట్టంపల్లి**

మన ప్రజావాణి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురి అవుతున్నా, నివారణలో అనేక చర్యలు చేపడుతున్నారు. ఇటీవల కాలంలో పెద్ద పెద్ద నగరాలలో చెరువులు, కుంటలు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడం ద్వారా చెరువుల పరిరక్షణ, చెరువుల కబ్జాలను పరిశీలించడం కనిపిస్తుంది. కానీ గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు యధేచ్ఛగా ఆక్రమణలకు గురి అవుతున్నా, అధికారుల యంత్రాంగం నిద్రమత్తు వదిలిన పరిస్థితి కనిపించడం లేదు. మండల కేంద్రాల చెరువులు ఆక్రమణలకు గురి అవుతున్నాయి. కొంతమంది తమ స్వప్రయోజన భూముల్లో కలుపుకుంటుండగా, మరికొంతమంది ఆక్రమార్కులు రెండో పేరుతో చెరువు స్థలాలు అమ్మివేయడం, ఆంజనేయ ఆలయాల కట్టడాలు వేసుకుంటున్నాం. సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నాగార్జున సాగర్ నియోజకవర్గం మల్కాపురం మండల కేంద్రంలో ఉన్న తీగల చెరువు ఆక్రమణలు కొంతకాలంగా పరిసర ప్రాంత ప్రజల్లో చర్చనీయాంశంగా మారుతోంది. ప్రభుత్వ రికార్డుల్లో 101 ఎకరాల 37 గుంటల విస్తీ ర్ణం ఉందని ఉంది. కానీ ప్రస్తుతం 60 ఎకరాలు మాత్రమే ఉంది. సుమారు 41 ఎకరాల చెరువు భూమి ఆక్రమణకు గురైంది.

**సర్వే నంబర్ 501లో పరిస్థితి ఏమిటి..?**

రికార్డుల ప్రకారం సుమారు 101 ఎకరాల 37 కుంటలుగా ఉన్న తీగల చెరువులో సర్వే నంబర్ 501లో ప్రస్తుతం సుమారు 60 ఎకరాల భూమి మాత్రమే మిగిలి ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మిగిలిన భూమిని చుట్టూ అనేక రకాలుగా ఆక్రమణలు జరిగినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో తీగల చెరువు భౌగోళికంగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**గతంలో కోర్టును ఆశ్రయించిన రైతులు..**

తీగల చెరువు ఆక్రమణలపై గతంలో కూడా పలువురు రైతులు కోర్టును ఆశ్రయించినట్లు స్థానికులు తెలియజేస్తున్నారు. అనంతరం కోర్టు తమ వద్ద స్టే ఉందని జోక్యం చేసుకోవద్దని రాజకీయ కారణాలతో సర్వే మధ్యలోనే నిలిచిపోయిందని, సర్వే ఎందుకు మధ్యలోనే ఆగిపోయింది, ఎవరి ఒత్తిడితో ఆగిపోయిందో అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**రైతులకు నీటి తీవ్ర అభావం...**
**చెరువు లెక్కలకే పరిమితమా ఎంతి?**

ఇప్పటికే సగటు వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెరువును కూడా ఆక్రమణలతో కూడివస్తే ఆయకట్టు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని రైతులు అంటున్నారు. చెరువు పూర్తిగా నిండినా గతంలో రోజుల్లో ఒకటి రెండు పంటలకు సరిపడే స్థాయిలో నీరు మిగిలే పరిస్థితి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువు అనేది కాపాడాల్సిన అధికారులు అవలంబన చూస్తూ కూడా మౌనం వహిస్తే భవిష్యత్ తరాలకు నీటి పారుదల ఎలా మిగులుతుందని ప్రశ్నిస్తున్నారు.


# ఏపీ లిక్కర్ స్కాం.. కారుమూరికి వైద్య పరీక్షలు పూర్తి



**హైదరాబాద్, ఆగస్టు 24 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో జరిగిన మద్యం రవాణా కాంట్రాక్టుల్లో అక్రమాలకు సంబంధించి వైసీపీ నేత, మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావును ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. కొండాపూర్‌లోని ఆయన నివాసంలో (ఆదివారం) ఈడీ అధికా రులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో కారుమూరికి హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో (సోమవారం) వైద్య పరీక్షలు పూర్తి చేశారు. అనంతరం కారుమూరిని నాంపల్లి కోర్టులో హాజరుపరచనున్నారు. ఇదే కేసులో ఇప్పటికే కారుమూరి కుమారుడు సునీల్‌ను అరెస్ట్ చేశారు.నా అకౌంట్‌లో ఎలాంటి డబ్బులు జమ అవ్వలేదు: కారుమూరిగాంధీ ఆసుపత్రి వద్ద మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. తన అకౌంట్‌లో ఎలాంటి డబ్బులు జమ అవ్వలేదని తెలిపారు. ఈ కేసులో తన కొడుకును అరెస్టు చేశారని, ఇప్పుడు తనను అరెస్టు చేశారని వెల్లడించారు. తన కుటుంబాన్ని మొత్తం అరెస్ట్ చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. తనకు ఏ కన్‌స్ట్రక్షన్ కంపెనీ తెలియదని చెప్పుకొచ్చారు.తనకు ఏ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నుంచి ఎలాంటి డబ్బులు చేరలేదని ఆయన అన్నారు. సుదర్శన్ కన్‌స్ట్రక్షన్ నుంచి తనకు డబ్బులు చేరాయన్నమాట అవాస్త వమని చెప్పారు. సుదర్శన్ కన్‌స్ట్రక్షన్‌లో జరిగే వ్యవహారాలు తనకెలా తెలుస్తాయని ప్రశ్నించారు. ఈ కేసులో నిజా నిజాలన్నీ కోర్టులో తేలుతాయని కారుమూరి వెంకట నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు మద్యం విక్రయాలు అరికట్టాలి

- MRP కంటే అదనంగా వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్
- జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



జై భీమ్ జై భారత్ జై భారత రాజ్యాంగం
భీమ్ ఆర్మీ భారత్ ఏక్తా మిషన్
& ఆజాద్ సమాజ్ పార్టీ (కాన్షీరాం) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ
దొబ్బల ప్రవీణ్ కుమార్ M.A., B.Ed.
సెల్: 9603061399
తేది. 24/08/2026
[illegible]
Dobbala Praveen Kumar
Bheem Army Dist President



**రాజన్న సిరిసిల్ల జిల్లా:** జిల్లాలోని కొన్ని వైన్ షాపులు వారు సిండికేట్ విధానంలో బెల్ట్ షాపులకు వారికి మద్యం సరఫరా చేసే సమయంలోనే వీ్రా కంటే సుమారు రూ.10 అదనంగా వసూలు చేస్తున్నారని, అనంతరం బెల్ట్ షాపుల నిర్వాహకులు ఆ అదనపు మొత్తంతో పాటు మరో రూ.30 వరకు కలిపి గ్రామాల్లో ఒక బీరు లేదా క్వార్టర్ బాటిల్‌పై రూ.30 నుంచి రూ.40 వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన వీ్రా ధరలకు మద్యం విక్రయించాల్సి ఉండగా, వైన్స్ షాపులు బెల్ట్ షాపులు గ్రామీణ ప్రాంతాల్లో వినియో గదారుల నుంచి ఇష్టారాజ్యంగా అధిక ధరలు వసూలు చేస్తున్న పరిస్థితి ఏర్పడిందని ,ఒక బీరు లేదా క్వార్టర్‌పై అదనంగా రూ.30--రూ.40 చెల్లించాల్సి రావడంతో కూలి పని చేసే వారు,రోజు వారి కార్మికులకు సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడుతోందని అన్నారువైన్ షాపులు, బెల్ట్ షాపుల మధ్య జరుగుతున్న ఈ ధరల వ్యవహారంపై ఎక్సైజ్ శాఖ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రజలకు తెలిసిన అవసరం ఉందని అన్నారు,ఇప్పటికి అయినా అధికారులు సమగ్రంగా విచారణ జరిపి, వీ్రా కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే జిల్లాలో మద్యం విక్రయాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసే విధానం, వసూలు చేస్తున్న ధరలు, గ్రామాల్లో విక్రయిస్తున్న ధరలను పరిశీలి ంచాలని ప్రజల నుంచి అధిక ధరలు వసూలు చేయకుండా చూడాలని . పేద మధ్యతరగతి సామాన్య కూలి, కార్మిక వారి కుటుంబాలను రోడ్ పాలు కాకుండా చూడాలని అన్నారు,ఈ అంశంపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత శాఖల అధికారులతో విచారణ చేయించి, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ నాయకులు హరీష్ మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి ఛాంపియన్‌షిప్ 2026.. తిరుపతిలో పోటీలను ప్రారంభించిన మంత్రులు




**తిరుపతి, ఆగస్టు 24:** తిరుపతిలో అమరావతి ఛాంపియన్‌షిప్ 2026 రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి.సోమవారం) ఉదయం ఎస్వీ యూనివర్సిటీ తారకరామా గ్రౌండ్స్‌లో హోం మంత్రి వంగలపూడి అనిత, మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ.. గొప్ప గొప్ప విజయాలు సాధించిన వారికి క్రమశిక్షణ కీలమైందన్నారు. క్రమశిక్షణ ఉంటేనే జీవితంలో రానిస్తారని తెలి పారు. ఇప్పుడు క్రీడాకారులుగా ఉన్న వారిలో ఐఏఎస్, ఐపీఎస్‌లు అయ్యేవారు ఉంటారని చెప్పారు. క్రీడాకారులకు మూడు శాతం రిజర్వేషన్ ఇచ్చి, ఉద్యోగాలు ఇచ్చింది చంద్రబాబు ప్రభుత్వమని చెప్పుకొచ్చారు. మట్టిలో మాణిక్యాలను తీసుకురావటానికి కృషి చేస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు హోం మంత్రి అనిత ధన్యవాదాలు తెలియజేశారు.కూటమి పాలనలో క్రీడలకు స్వర్ణయుగం: శాప్ ఛైర్మన్వైసీపీకి క్రీడాకారులంటే చిన్నచూపని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. క్రీడాకారులకు ఉద్యోగాలు ఇస్తే వద్దని అంటున్నారని మండిపడ్డారు. క్రీడాకారులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ పెడితే తప్పు పడుతున్నారని విమర్శించారు. వారు పాలనలో ఉన్నప్పుడు ఏనాడు ఎవరినీ నిదుయ్యబడ్డారు. కూటమి పాలనలో క్రీడలకు స్వర్ణయుగమని రవినాయుడు పేర్కొన్నారు.

# రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం

**నస్రుల్లాబాద్ ఆగస్టు 24 (ప్రజావాణి )**

నస్రుల్లాబాద్ మండల పరిధిలో మైలారం గ్రామం శివారిలో వెలసిన రాజ రాజేశ్వరి స్వామి ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణమాసం సందర్భంగా రెండవ సోమవారం రోజున స్వామివారికి అభిషేకం మంగళ హారతి. తీర్థ ప్రసాదం వితరణ చేశారు. భక్తులు కటికే హుస్సేన్ దంపతుల ఆధ్వర్యంలో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఆలయం కమిటీ సభ్యులు. స్థానిక భక్తులు పాల్గొని భోజన వితరణలో భాగమయ్యారు. శ్రావణ మాసం సందర్భంగా ప్రతి శనివారం ప్రతి సోమవారం నియంతరంగా జరుగుతున్న ఈ సేవ కార్యక్రమం స్థానికుల సహకారంతో మరింత విస్తృతంగా కొనసాగుతుందని దేవాలయం కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో కటికే హుస్సేన్ కుటుంబ సభ్యులు, ఆలయం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# కోదండరామపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్నాక్స్, వాటర్ గ్లాసుల పంపిణీ



**ప్రెస్ క్లబ్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం అంజి కుమారుడి పుట్టినరోజు వేడుకలు..**

**మునగాల, ఆగస్టు 24/ ప్రజావాణి** :మునగాల మండలం కోదండరామపురం గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఉదయం విద్యార్థులకు స్నాక్స్ బాక్సులు, వాటర్ గ్లాసులు మరియు చాక్లెట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రెస్ క్లబ్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం అంజి కుమారుడు గడ్డం రుద్రాంశ్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రుద్రాంశ్ తన చేతుల మీదుగా పాఠశాలలోని తోటి విద్యార్థులకు, అంగన్‌వాడీ మరియు ప్రాథమిక పాఠశాల పిల్లలకు చాక్లెట్లు, స్నాక్స్ బాక్సులు, వాటర్ గ్లాసులను అందజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు కూడా వీటిని బహూకరించి వారి ఆశీస్సులు అందుకున్నారు. తమ పుట్టినరోజున తోటి పిల్లలకు ఉపయోగపడే వస్తువులను పంపిణీ చేయడం పట్ల ఉపాధ్యాయులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ రుద్రాంశ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై నివేదిక సిద్ధం చేసిన క్రమశిక్షణ కమిటీ



**హైదరాబాద్, ఆగస్టు 24 :** తెలంగాణ మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై క్రమశిక్షణ కమిటీ నివేదిక సిద్ధం చేసింది. ఈ నివేదికను తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఈకమిటీ ఇవ్వనుంది. ఈ క్రమంలోనే కొండా సురేఖపై చర్యలకు రంగం సిద్ధమైనట్లు సమాచారం.కొండా సురేఖతో పాటు మరో ఇద్దరి వ్యవహారంపై కఠిన నిర్ణయం తీసుకునేలా క్రమశిక్షణ కమిటీ సిఫారసు చేసినట్లు తెలుస్తోంది. (సోమవారం) సాయంత్రం ఈ నివేదికను ఏఐసీసీకి మహేశ్ గౌడ్ పంపనున్నారు. కొండా సురేఖ వివరణకు క్రమశిక్షణ కమిటీ సంతృప్తి వ్యక్తం చేయలేదని సమాచారం.ఆమెపై చర్యలు తీసుకోవాలని క్రమశిక్షణ కమిటీ సిఫారసు చేసింది. సీఎం రేవంత్‌రెడ్డిపై సురేఖ కూతురు సుస్మిత ఆరోపణలు చేస్తే సహజ న్యాయ సూత్రం ప్రకారం సురేఖ ఖండించాల్సిందని ఈ కమిటీ అభిప్రాయపడింది. సీఎం, ప్రభుత్వం, పార్టీపై ఎవరు తప్పుడు మాటలు మాట్లాడినా చర్యలు ఉండాల్సిందేనన్న కమిటీ స్పష్టం చేసింది. గతంలో కొండా సురేఖను కాపాడానని, ఇక తానేమీ చేయలేనని మహేశ్ గౌడ్ స్పష్టం చేసిన విషయం తెలిసిందేసీఎం రేవంత్‌రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. రాష్ట్రంలోని తాజా పరిణామాలపై ఇరువురు నేతలు చర్చిస్తున్నారు. ఇటీవల భట్టితో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి భేటీ అయ్యారు. కొండా సురేఖ అంశంపై సీఎంరేవంత్,భట్టిచర్చించనున్నట్లు సమాచారం.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com